నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం
6 ఫిబ్రవరి
2024
పేజీలు 8

# పల్నాడు జిల్లా

# పల్నాడు వైసీపీలో...
# కొనసాగుతోన్న రచ్చ..!!

- అసంతృప్తులు ఉన్న సెగ్మెంటులలో అధిష్టానం చర్యలు
- సత్తెనపల్లి పై వ్యూహాత్మక నిర్ణయాలు
- గురజాల, నర్సరావుపేటపై ఇప్పటికీ గజిబిజి
- ఇప్పటికే మక్కెన పార్టీకీ రాజీనామా
- ఈ నెల 8న తన కార్యాచరణను ప్రకటించే
- గుంభనంగా ఎవరి వ్యూహం వారిదే

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. తెలంగాణా ఎన్నికల నేపథ్యంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో అప్రమత్తంగా ఉండాలని భావించినట్లు తెలుస్తోంది. రెండసారి అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా టిడిపి ముఖ్యనేతల అడ్డాలపై గురి పెట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో టిడిపి సీనియర్ నేతల సెగ్మెంటులపై గురి పెట్టిన జగన్ ప్రధానంగా పల్నాడు జిల్లాలో జరుగతోన్న పరిణామాలపై సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం అందుతోంది. జిల్లాలోని గురజాల,నర్సరావుపేట,,సత్తెనపల్లి, నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.అంతే కాకుండా వైసీపీలో అంతర్గత విభేదాలు ఉన్న నియోజకవర్గాలను గుర్తించిన అధిష్టానం ఆయా నియోజకవర్గాలలో ఏం చర్యలు తీసుకోవాలో జిల్లా కో-ఆర్డినేటర్లకు తెలియజేసినట్లు సమాచారం. ఇప్పటికే పల్నాడు జిల్లాలోని ఒక నియోజకవర్గంలో సీటు విషయంలో రచ్చ జరుగతోంది.అది అధిష్టానం దృష్టికి వెళ్ళినట్లు సమాచారం. తెలుస్తోంది.కాగా, మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఎలా ఉన్నా గురజాల నియోజకవర్గంలో వింత రాజకీయం నడుస్తోంది. సిటింగ్ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మధ్య వివాదం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ఈ నేపథ్యంలో టిక్కెట్ విషయంలో ఎమ్మెల్సీ జంగా స్పీడు పెంచారు. నియోజకవర్గంలో సమావేశాలను ఏర్పాటు చేశారు. సమావేశాలలో తనకు సీటు ఇవ్వాలని అన్నీ అర్హతలు నాకే ఉన్నాయన్న విషయాన్ని మిగతా 3వ పేజీలో





## భార్యా భర్తల మధ్య గొడవ
# ఇద్దరు పిల్లలు మృతి

**భర్త, ముగ్గురు పిల్లలకు టీలో ఎలుకల మందు కలిపి ఇచ్చి తాను తాగిన భార్య**

**మాచర్ల, మేజర్ న్యూస్:** మాచర్ల మండల పరిధిలోని నారాయణరెడ్డిపురం తండాలో భార్యా భర్తల మధ్య గొడవ జరగటంతో భార్య భర్తతో పాటు నలుగురు పిల్లలకు టీలో ఎలుకల మందు తాపించి తాను తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం జరిగింది. విజయపురిసౌత్ ఎస్ఐ కొండారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణరెడ్డి పురం తండాకు చెందిన రమావత్ వసంత రవి నాయక్ భార్య భర్తల మధ్య వివాదం జరగటంతో భార్య భర్తతో పాటు నలుగురు పిల్లలకు టీ లో ఎలుకల మందు తాపించి తాను అదే టీ తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో ఇద్దరు పిల్లలు మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్సై కొండారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణరెడ్డి పురం తండాకు చెందిన రమావత్ రవినాయక్కు భార్య వసంత, కుమారులు రమావత్ భానుప్రకాష్, కార్తీక్ ప్రకాష్, కవలలు ఈశ్వర్, ఉమేశ్వర్ ఉన్నారు. వీరిలో కార్తీక్ ప్రకాష్ నల్గొండ జిల్లా దామర్లచర్ల మండలం నరసాపురంలో అమ్మమ్మ దగ్గర

## నరసరావుపేటలో..
# ఎగిరే జండా ఏది..!



**నరసరావుపేట మేజర్ న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎవరి జెండా ఎగరనుంది. ఏ పార్టీ ఇక్కడ అధికారం చేపట్టనుంది. అనే చర్చలు నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు, వివిధ టీవీ ఛానళ్లు, యూట్యూబ్ ఛానల్, చిన్న పెద్ద దినపత్రికలు ఎవరికి తోచిన సర్వేలు వారు చేస్తున్నారు. ఏదో ఒక పార్టీకి అనుకూలంగా సర్వే ఫలితాలను వెల్లడిస్తున్నారు. కానీ నియోజకవర్గంలో ఓటర్లు ఏ పార్టీని గెలిపించాలి, ఏ అభ్యర్థిని ఎమ్మెల్యేగా ఎంపిక చేయాలి అని నియోజకవర్గ ఓటర్లు ఎప్పుడో నిర్ణయించారు. ఇక రానున్న ఎలక్షన్ జరగటం ఫలితాలు వెల్లడించటం అనేది జస్ట్ ఫార్మాలిటీ.

**-పార్టీ బలహీనతలు**

రాజకీయ పార్టీ బలహీనతలను ఒకసారి పరిశీలిస్తే వైసీపీ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సెక్టార్ లో పనిచేస్తున్న కార్మికులు అసంతృప్తితో ఉన్నారని చెప్పవచ్చు. వీళ్ళు దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది ఉండవచ్చు అని అంచనా. వీళ్ళ నుంచి ఒక 8 శాతం ఓట్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు వల్ల వైసీపీ బలం 51.5 శాతం నుంచి 43.5 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. ఆ 8 శాతం ఓట్లు ప్రత్యామ్నాయంగా టిడిపి, జనసేన కూటమికి పడితే 52.5 శాతానికి పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**-నరసరావుపేట నియోజకవర్గంలో**

నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపుగా మొత్తం 2,38,000 మంది ఓటర్లు ఉన్నారు. అందులో ముస్లింలు 34,000 మంది. కమ్మ 30,000 మంది. రెడ్డి 28,000 మంది. వడ్డెర 24,000 మంది. నాయుడు 25,000 మంది. వైశ్య 16,000 మంది. యస్.సి., యస్.టి కలిపి 35,000 మంది. యాదవులు 12,000 మంది. బ్రాహ్మణులు 5,000 మంది . ఇతర కులాల వారు 29,000 మంది ఉన్నారు. 2019 ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గంలో వైసీపీ తరఫున డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోటీ చేశారు. ఈయనకు 55.15 శాతం ఓట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ తరఫున డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పోటీ చేశారు. ఈయనకు 37.52శాతం ఓట్లు వచ్చాయి. జనసేన పార్టీ తరఫున సయ్యద్ జిలాని పోటీ చేశారు. ఈయనకు 4.7 ఎనిమిది శాతం మిగతా 3వ పేజీలో

## సత్తెనపల్లి నూతన తహాశీల్దార్ గా "ఉషా"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి నూతన తహాశీల్దార్ గా సి. హెచ్ ఉషా సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఉష ప్రకాశం జిల్లా, సింగరాయకొండ తహసీల్దార్ గా పనిచేశారు. ప్రకాశం జిల్లా, మర్రిపాడు తహసీల్దార్ గా పనిచేసిన ఎం. హరిబాబును రాజుపాలెం తహసీల్దార్ గా నియమించారు. నెల్లూరు జిల్లా కావలి ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న హుస్సేన్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు. వీరు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

## కరాటేలో విజయ డంకా మోగించిన విద్యార్థులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

బాపట్ల జిల్లా, బాపట్ల టి.టి.డి. కళ్యాణ మండపంలో కరాటే ఇంటరేట్ ఛాంపియన్షిప్ జరిగినది. ఈ టోర్నమెంటులో సత్తెనపల్లికి చెందిన " షీకాకాయ్ షిటోరియో" కరాటే స్కూలు విద్యార్థినీ, విద్యార్థులు 22 మంది విజయ ఢంకా మ్రోగించారు. అంతేకాకుండా బ్లాక్ బెల్ట్ విభాగంలో జి.టి. జశ్విత, యం.రాం బ్రహ్మోచారి ఛాంపియన్స్ గా నిలిచారు. బాపట్లలో జరిగిన ఇంటర్బేట్ కరాటే ఛాంపియన్షిప్ కటా విభాగంలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

**వ్యక్తిగత బాలికల కటా విభాగం:**

జి.టి.జశ్విత, టి. నిఖిత, అక్షయ, ఎస్.ఎస్.ఎస్ అక్షర.

బ్రౌంజ్:- ఎస్. శరణ్య.

**వ్యక్తిగత బాలుర కటా విభాగం:**

డి.యం.ఎస్. రామబ్రహ్మోచారి-గోల్డ్, బి. బాలాజి -గోల్డ్, ఎల్. గేష్టు-గోల్డ్, టి. అఖిల్, బి. లోకేష్-సిల్వర్, టి. నాగనితీష్నాయుడు-సిల్వర్, సి. హెచ్.జస్వంత్, పి.ఎస్.ఎన్. చరణ్ -బ్రౌంజ్, పి.ఎన్.వి.సుఖేత్-బ్రౌంజ్, బి. టిషాంత్-బ్రౌంజ్, ఎ. ధనుంజయ్-బ్రౌంజ్, పి.ఎస్. కార్తికేయ-బ్రౌంజ్, బి.సత్యన్నా రాయణ-బ్రౌంజ్, కె.తేజా ప్రకాష్, ఎల్ కిరీట్, వి. దివీస్ వి. అభినవ్ లు విజయం సాధించిన వారిలో ఉన్నారు. విజ యం సాధించిన కరాటే స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు షిహాన్ అనుముల రాం బాబు, అనుముల రామయ్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## తాసిల్దారుగా దిలీప్ కుమార్

ఈపూరు, మేజర్‌న్యూస్



ఈపూర్ తహసిల్దారుగా డి దిలీప్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన ఏవి సుధాకర్ ప్రకాశం జిల్లాకు బదిలీ అయినారు.ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలో తాసిల్దారుగా పనిచేస్తున్న దిలీప్ కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగ వీఆర్వోలు సచివాలయం,సర్వేర్లతో సమావేశం నిర్వహించారు.

## కారంపూడి నూతన తహసిల్దార్ గా బి. జయవర్ధన్

కారంపూడి, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తహసీల్దార్లు బదిలీలు...ప్రకాశం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 30 మంది తహశీల్దార్లను పల్నాడు జిల్లా కు బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ...

# హుస్సేన్ నగరం గ్రామంలో రైతు క్షేత్రం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

హెనిష్ట సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి... బాల మిరప విత్తనము మెగా రైతు క్షేత్రం ను సోమ వారం పెదకూరపాడు మండలం, హుస్సేన్ నగరం గ్రామంలో నిర్వహించారు. ఈ మిరప పంటను చూడటానికి రైతులు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మిరప పంట దిగుబడిని చూసి రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా రైతు నందిగామ హరిబాబు మాట్లాడు తూ... మిరప పంటను సాగు చేయడానికి.. అనుకూలమైన విత్తనాలు అందించిన హెనిష్ట సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి ధన్యవా దాలు తెలిపారు. ప్రతి రైతు సాగు చేయడానికి అధిక దిగుబడులు సాధించడానికి వేసుకో దగ్గ విత్తనం అని వారన్నారు. ఈ సందర్భంగా కంపెనీ వారు మాట్లాడుతూ...ముమ్మందు మరింత మంచి విత్తనాలను అధిక దిగుబడులను సాధించే కొత్త రకం విత్తనాలను అందుబాటులో తెస్తామని




చెప్పారు. ఈ కార్యక్రమంలో హెనీష్ట ఇండియా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు.ఎం రామచంద్ర రెడ్డి, బిజినెస్ మేనేజర్ డి . పెద్ద రసూల్, , మధు, టిఎస్ఎం చిన్న రసూల్, జి ఉపేందర్, బి కిరణ్, డిస్ట్రిబ్యూటర్స్ వెంకటరమణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ సత్తెనపల్లి, సూర్యచంద్ర సీడ్స్ అండ్ పెస్టిసైడ్ గుంటూరు, పుల్లారెడ్డి సీడ్స్ పిడుగురాళ్ల, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు లైసెన్స్ తప్పనిసరి పల్నాడు జిల్లా అసిస్టెంట్ కమిషనర్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

వ్యాపారులు తమ వ్యాపార నిర్వ హణకు తప్పనిసరిగా లైసెన్సు పొందాలని పల్నాడు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి జి .ధనలక్ష్మి అన్నారు. సోమవారం నరసరావుపేట లోని చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో వ్యాపారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపార సంస్థల చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాల న్నారు. దుకాణాలతో పాటు సంస్థలు ఈనెల 29 లోపు లైసెన్సు నమోదు చేసుకోవాలని సూచిం చారు, హెూటళ్లు, టీ స్టాల్స్, మెకానిక్ షాపులు, మెడి కల్ షాపులు, కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ తదితర వ్యాపార దుకాణాల నిర్వా హకులు తప్పకుండా లైసెన్సు పొంది ఉండాల న్నారు. అలాగే లైసెన్స్ కాలం పూర్తి అయిన వారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. లైసెన్సు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉం టాయని పేర్కొన్నారు. వ్యాపార సంఘాలు వ్యాపా రులతో రిజిస్ట్రేషన్లు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కే విష్ణు సాస్రూప్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## దైవ సేవకుల దాతృత్వం

దుర్గి, మేజర్ న్యూస్: మండలంలోని పోలేపల్లి గ్రామంలో షాలేము ప్రార్థన మందిరం సంఘ కాపరి మాగులూరి చంద్రపాల్ కుమారుడు యం ఐజక్ పాల్ దైవ సేవ చేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న దుర్గి మండలంలోని పాస్టర్ ఫెలోషిప్ బృందం (గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్)ఆ కుటుంబాన్ని పరామర్శించి,మండలంలోని సేవకులు ఆ కుటుంబం కొరకు ప్రార్థించి సేవకుని భార్య మనీషా కు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ ఏ జానయ్య మాట్లాడుతూ, ఫెలోషిప్ ద్వారా అన్ని



విధాలుగా తప్పకుండా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సేవకులు ఏ యోహాను,పి అన్నారావు ,సిహెచ్ మార్క్, జివందనం,జి యేసురత్నం, కే ప్రదీప్ చంద్ర, జి దావీదు, ఫెలోషిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నిరుపేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. పట్టణంలో పేదలు పట్టెడన్నం కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తి పాటి పుల్లారావు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు భోజనం అంది స్తున్నారు. ఎంతోమంది అభాగ్యులు, పేదల ఆకలి తీరు స్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ పట్టణ ప్రజల నుంచి ప్రశం సలు అందు కుంటున్నాయి. సోమవారం కల్యాణి సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ద్వారా 643 మందికి భోజన సదు పాయం కల్పించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛం దంగా వచ్చి తమ సేవలను అందిస్తున్నారు. సోమవారం షేక్ వసీం షేక్ కరీమ్, తూబాడు సుభాని షేక్ ఉమర్, షేక్ ఖాజా, టైలర్ ఖాజావలి. షేక్ మస్తాన్ వలి.షేక్ అన్సర్ తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు స్వచ్ఛందంగా సేవలందించారు.

## రైలు ట్రాక్ పై గుర్తుతెలియని వృద్ధుని మృత దేహం..



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** రైలు ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున రావు తెలిపారు. సోమవారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం కొండమూడులోని సీతారాంపురం మైన్స్ వద్ద గల న్యూ పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు రైల్వే కట్టపై మృతి చెంది ఉన్నాడన్నారు. వృద్ధుని వద్ద ఆధారాలు లభించలేదన్నారు. మృతుని వయసు సుమారు 60 సంవత్సరాల పైన ఉంటుందని అన్నారు. నడికుడి రైల్వే స్టేషన్ ఏస్ ఐ శ్రీనివాసరావు పోస్టుమార్టం నిమిత్తం మృతి చెందిన వృద్ధుని గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అన్నారు. మృతుని గుర్తించిన వారు పిడుగురాళ్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా సిఐ కోరారు.

## ఇద్దరు పిల్లలు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్నాడు. రవినాయక్ హైదరాబాద్లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పది రోజులకు ఒకసారి గ్రామంలో ఉన్న భార్య వసంత, పిల్లల వద్దకు వచ్చి వెళ్తూ ఉండేవాడు. గత రెండు రోజుల క్రితం రవినాయక్ తండాలోని కుంటుంబ సభ్యులకు వద్దకు వచ్చాడు. ఆదివారం ఉదయం బార్య, భర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో భార్య గొడవను మనస్సులో ఉంచుకొని టీలో ఎలుకల మందు కలిపి భర్త రవినాయక్. తన వద్ద ఉన్న ముగ్గరు కుమారులు బానుప్రకాష్, ఈశ్వర్, ఉమేశ్వర్లకు త్రాగించి తను కూడా తాగింది. మధ్యాహ్న సమయంలో వాంతులు అవుతుండటంతో కుటుంబ సభ్యులందరిని మాచర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై నరసరావుపేట తరలిస్తుండగా రెండున్నర సంవత్సరాల వయస్సు ఉన్న ఈశ్వర్ మార్గం మధ్యలో చనిపోయాడు. రవినాయక్ను నరసరావుపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా భానుప్రకాష్, ఉమేశ్వర్లను శ్రీకేర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బానుప్రకాష్( 12)కు కూడా పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్సకై హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలోని మిర్యాలగూడలో మృతిచెందాడు. వసంతను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈశ్వర్. బానుప్రకాష్ మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నరసరావుపేటలో ఎగిరే జండా ఏది..!

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు పోలయ్యాయి. ఈ ఎలక్షన్లో రాష్ట్రంలో జగన్ ప్రవాహం వల్ల అత్యధికంగా వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వచ్చాయి. 2024 ఎన్నికల్లో పై విధంగా నరసరావుపేట నియోజకవర్గాన్ని సమీక్ష చేస్తే జనసేన టిడిపికి 2019 ఎన్నికల్లో వచ్చిన ఓట్లు 42.3శాతం. పై విధంగా ప్రతికూల, అనుకూల పరిస్థితుల కారణంగా వైసీపీకి ఎనిమిది శాతం ఓట్లు తగ్గి, టిడిపి జనసేన లకు ఎనిమిది శాతం ఓట్లు పెరిగితే నియోజకవర్గంలో ఏ పార్టీ జెండా ఎగరనుందో స్పష్టంగా అర్థం అవుతుంది.

## చట్టసభలలో బహుజనులకు అవకాశం ఇవ్వాలి

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** 1236 రోజులుగా మందడం నడి బొడ్డున తాళ్ళయపాలెం జంక్షన్లో మూడు రాజధానుల కోసం ఉద్యమం జరుగుతోందని సోషల్ డిపార్ట్మెంట్ ఫ్రంట్ అధ్యక్షులు మాది గాని గురునాథం, అన్నారు. సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా మూడు రాజధానుల ఉద్యమం చేశామని అన్నారు.54 వేల ఇళ్ల గృహాల నిర్మాణం జరగలేదని వాటికి స్టే తీసుకు వచ్చారని అన్నారు. డెమోక్రసీ ఇన్ బాలన్స్ పేరుతో స్టేట్ తీసుకొచ్చారని అన్నారు. మూడు రాజధానుల మీద స్టే తీసుకొచ్చారని ఇవన్నీ పరిష్కారం కాలేదని 2024 ఎన్నికల్లో ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ మూడు రాజధానుల ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బహుజన పరిరక్షణ సమితి నుండి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అవకాశం ఇవ్వాలన్నారు. బహుజనుల యొక్క వాదాన్ని వినిపించడానికి చట్టసభల్లో అవకాశాన్ని కల్పించాలన్నారు. బహుజనులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నామన్నారు. మా హక్కుల గురించి మాట్లాడుకునేందుకు చట్టసభలలో మాకు అవకాశం ఇవ్వాలని కోరారు. మా అంశాన్ని కూడా ప్రతిపక్షాలు అధికార పక్షాలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. మా హక్కుల సాధన కోసం పోరాడుతామన్నారు. నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభివృద్ధి వికేంద్రీకరణ గురించి రాశారో దాని ప్రకారం మూడు రాజధానులు ఏర్పాటు చేస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎక్కడ ఎవరిని ఆశించకుండా అభివృద్ధి వికేంద్రీకరణ మూడు రాజధానులు ఇళ్ల పట్టాల విషయంలో ఉద్యమాన్ని చేసామన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్, షర్మిల మా వైపు రాలేదు అన్నారు. చట్టసభలలో బహుజనులకు అవకాశం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి మహిళా నాయకురాలు ఇందుపల్లి సుభాషిని, నాయకులు ఈ పూరి ఆదాం,బి.సాంబయ్య, కారుమూరి పుష్ప రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత





### -మంత్రి సత్యనారాయణ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యారంగం కోసం రూ. 72 వేల కోట్లు ఖర్చు చేశామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం నరసరావుపేట నియోజక వర్గంలోని కాకాని వద్ద జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీలో అకాడమీ బ్లాక్-2, తరగతి గదులు, సి.సి. రోడ్లను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జేఎన్టీయూ కళాశాలకు సాంక్షన్ అయినప్పటికీ తరవాత టిడిపి ప్రభుత్వంలో విధులు ఉన్నప్పటికీ నరసరావుపేట లో తాత్కాలిక బిల్డింగ్ తో క్లాసులు నిర్వహించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత బిల్డింగ్ నిర్మాణం చేపట్టి రూ. 100 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. ఇంకా ఎంతో జరగాల్సి ఉందన్నారు. ఒక విద్యార్థి రెస్పెక్టబుల్ ఉద్యోగంలో ఉండడం వల్ల వారి గ్రామాల రూపురేఖలు మారిపోతాయి,అది దృష్టిలో పెట్టుకిని విద్యార్థులు యంబిషన్ తో ముందుకు వెళ్ళాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సలహాలు, సందేహాలు, ఏంటో నేరుగా స్పందిస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నరసరావుపేట కాలేజ్లో రూ.39కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లను జిల్లా ఇన్చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. కారుమూరి మాట్లాడుతూ జేఎన్టీయూ కాలేజీ బ్రాంచ్ నరసరావుపేట లో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్,ఇంటర్నెట్ ఫెసిలిటీ, డిజిటల్ లైబ్రరీ,స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్తో పాటు ఎన్సిసి క్యాంప్ వంటివి ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరడంతో వాటిని త్వరితగతిన ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతి నిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు యూనివర్సిటీ వీసీ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ఆర్డీఓ, వివిధ శాఖలకు ప్రభుత్వ అధికారులు, జేఎన్టీయూ కాలేజ్ ప్రిన్సిపాల్, మరియు వైస్-ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు ఇంజనీర్లు అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పిటిసి, మండల కన్వీనర్, సర్పంచులు, ఉప-సర్పంచ్లు, గ్రామ నాయకులు, వివిధ వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీగా రవికాంత్

### శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు పోలీస్ అధికారులు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీగా సిహెచ్ రవికాంత్ బదిలీపై వచ్చారు. గతంలో ఆయన విజయవాడ నగర డిఎస్పీగా విధులు నిర్వహించారు. తాజాగా సోమవారం తెనాలి రోడ్డు లోని డిఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ ని కలిసిన వారిలో మంగళగిరి పట్టణ సీఐ ఎం శ్రీనివాసరావు, రూరల్ సీఐ వెంకట్రావ్, తాడేపల్లి సిఐ మధుసూదన్ రావు, మంగళగిరి పట్టణ ఎస్సై మహేంద్రా, రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్, ట్రాఫిక్ సిఐ బి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.




# పల్నాడు వైసీపీలో కొనసాగుతోన్న రచ్చ..!!

(మొదటి పేజీ తరువాయి)

అధిష్టానానికి తగిలే విధంగా గట్టిగా ప్రయత్నం, వాయిస్ను వినిపించారు. ఈనేపధ్యంలో ఎంపి కృష్ణదేవరాయలు పార్టీకీ రాజీయామా చేయడంతో ఎంపి బాటలోనే ఎమ్మెల్సీ వెళుతున్నారన్న ప్రచారం జరిగింది.అయితే ఎమ్మెల్సీ ఇంకా వేచిచూసే ధోరణిలోనే ఉన్నట్లుగా తెలుస్తోంది.ఇదిలావుండగా, ఆసరా చెక్కుల పంపిణీ విషయంలో ప్రొటోకాల్ రగధ చోటు చేసుకుంది.దీంతో ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి సైతం విలేకరుల సమావేశం పెట్టి ప్రొటోకాల్ విషయాన్ని అధికారులు చూసుకునేదని దానికి నాకు ఏం సంభంధం అని వెళ్ళడించారు. ఇదిలా కొనసాగుతున్న నేపధ్యంలోనే జంగా ఈ నెల 8న తన కార్యాచరనను వెల్లడిస్తానని ప్రకటించారు.

**గురజాలలో జరిగిన రాజకీయ పరిణామాలు:**

గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి, ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తి మధ్య నడుస్తోన్న పరోక్ష వార్ కారణంగా కార్యకర్తలు ఇబ్బంది పడే అవకాశం ఉందని అప్పటి వరకు సమన్వయం పాటించాలని అధిష్టానం ఇద్దరి నేతలకు చెప్పిటన్లు అప్పట్లో ప్రారం జరిగింది.అయితే సీటు నాకే కావాలని 2019లో అధినేత జగన్ చెప్పినట్లుగా విన్నాయని ఈ సారి తప్పనిసరిగా నేను పోటీ చేయాల్సిందేనని స్పష్టం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా,నియోజకవర్గంలో నన్ను కొందరు నేతలు డీగ్రేడ్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని దీంతో నన్ను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయలేక పోతున్నాను అందుకే సీటు అడుగుతున్నాను అనిసజ్జలకు చెప్పినట్లు తెలస్తోంది. ఇదే విషయాన్ని ధనుంజయరెడ్డి వద్ద కూడా స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇలాంటి ఒక్క నియోజక వర్గంలోనే కాకుండా పల్నాడు జిల్లాలోని మరో రెండు నియోజకవర్గాలలో కూడా ఇదే రచ్చ జరుగుతోంది.

**అధినేత జగన్ ప్రత్యేక దృష్టి,కొత్త ఒరవడికి శ్రీకారం:**

వైసిపి అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.రెండవసారి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్న జగన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ప్రత్యర్థి టిడిపిలో సీనియర్లు పోటీచేసే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించి వైసిపి జెండా ఎగరవేసేందుకు ప్రణాళికలు రచిసున్నట్లు తెలుస్తోంది.ఎన్నికలు మరో రెండు మాసాలు మాత్రమే ఉన్న నేపథ్యంలో కేడర్కు అనేక సంకేతాలు ఇస్తున్నారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు అనేక మార్గదర్శకాలు సూచిస్తున్నారు. ఇప్పటికే భీమిలి, దెందులూరు సభలను సక్సెస్ చేసిన జగన్ కేడర్కు విజయ సంకేతాలు ఇస్తున్నట్లుగా సభ నిర్వహణ జరుగుతోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లా లో యరపతినేని శ్రీనివాసరావు ఇన్చార్జిగా ఉన్న గురజాల, టిడిపి జిల్లా అధ్యక్షుడు,వినుకొండ ఇన్ఛార్జి జీవి ఆంజనేయులు, మాజీ మంత్రి, చిలకలూరిపేట ఇన్ఛార్జిగా ఉన్న పత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి, ఇటీవలే టిడిపిలో చేరి సత్తెనపల్లి ఇన్చార్జిగా ఉన్న కన్నా లక్ష్మి నారాయణ్ల, ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గాలలో మళ్ళీ వైసిపి జెండా ఎగిరే విధంగా వ్యూహాత్మకంగా వెళ్ళాలని ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. దీని కనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కో ఆర్డినేటర్లకు చెప్పిటనట్లు తెలుస్తోంది.

**ప్రజా ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజానీకానికి తెలుపునది ఏమనగా దుర్గ సిమెంట్స్ వర్క్స్ (ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ యొక్క ఒక యూనిట్) వారు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా దాచేపల్లి మండలము గామాలపాడు గ్రామంలో గల వారి ఖర్మాగారంలో సిమెంటు ఉత్పత్తి విస్తర్ణ (0.8నుండి 2.31 MTPA), క్లింకర్ ఉత్పత్తి (1.00 నుండి 2.00 MTPA) మరియు క్యాప్టివ్ సున్నపు రాయి గని (1.5నుండి 2.0 MTPA) వరకు పెంచుటకు తలపెట్టినారు. ఇందుకై వారు పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి నెం. F.NO.J-11011/719/2007-IA II (I) దత్ 20.12.2007 నాడు అనుమతి పొందినారు. ఈ అనుమతి లేఖ వివరములు పర్యావరణ మరియు అటవీశాఖ వెబ్ సైట్లో https:// envfor.nic.in చూడవచ్చును. మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వద్ద పొందుపర్చిరి.

# బీసీలను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం

- 2500 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టిన వైసిపి
- 75 మంది బీసీలను హతమార్చిన జగన్ రెడ్డి
- 30 బిసి సంక్షేమ పథకాలు తొలగించిన ప్రభుత్వం
- అన్న ఎన్టీఆర్ తో బీసీలకు గుర్తింపు
- బీసీలను మోసం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు





వినుకొండ, మేజర్‌న్యూస్

జగన్ అసమర్థ పాలనలో రాష్ట్రంలో బీసీలు తీవ్రంగా నష్టపోయారని, బీసీలను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి బీసీలు ఐక్యంగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ మండల స్థాయి టిడిపి జయహో బిసి సభ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ సంఘం నాయకులు న్యాయవాది సైదారావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జీవి ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 మంది బీసీలను పొట్టన పెట్టుకున్న కిరాతక వైసిపి ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. 2500 మంది బీసీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన దుర్మార్గుడు సైకో జగన్ రెడ్డి అని దుయపడ్డారు. ఎన్నికల ముందు బీసీలను ఆదుకుంటానని ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండ వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా బీసీలను అత్యంత అవమానపరిచిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసి గుర్తింపు వచ్చింది అన్న ఎన్టీ రామారావు అని, బీసీ అంటే టిడిపి, టిడిపి అంటే బీసీల పార్టీ అని వెలుగెత్తి చాటారన్నారు. అటువంటి బీసీలపై సైకో జగన్ రెడ్డి కక్ష కట్టి బీసీ నాయకులు నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టించడమే కాక అనేక మందిని హత్యలు చేయించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న ఎన్టీ రామారావు నాడు బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు నాయుడు పాలనలో మరో 10% కలిపి 34 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత టిడిపి దని అన్నారు. అటువంటి బీసీ రిజర్వేషన్లు జగన్ రెడ్డి వచ్చాక 10 శాతం తగ్గించి ద్రోహం చేశారన్నారు. రిజర్వేషన్ తగ్గింపుతో రాష్ట్రవ్యాప్తంగా 16 వేల పదవులకు బీసీలు దూరమయ్యారని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందన్నారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 30 బీసీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసి అన్యాయం చేసింది అన్నారు. బీసీలపై కక్ష కట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వం పనులు చేసిన బీసీలకు బిల్లులు నిలిపివేయటమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది బీసీ భూములను దౌర్జన్యంగా ఆక్రమించిన పరిస్థితి ఉందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ఈ రాష్ట్రాన్ని సైకో నుండి కాపాడుకునేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముందుకు రావడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో జే బ్రాండ్లతో వేలకోట్లు దోచుకున్న జగన్ రెడ్డి 32 వందల మంది ప్రాణాలను బలి తీసుకోవటమే కాక 35 లక్షల మంది అనారోగ్యానికి కారకుడయ్యాడని విమర్శించారు. పల్నాడు ప్రాంతంలో ఎంతోమంది బీసీ నాయకులపై దాడులు చేయించడమే కాకుండా మాచర్ల నియోజకవర్గంలో బిసి నాయకుడిని అతికిరాతంగా వైసిపి హత్య చేసిన సంఘటన అందరికీ తెలిసిందే అన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనేకమంది బీసీలపై దాడులు చేయించడం అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే దుర్మార్గానికి దాసి సుబ్బారావు అనే వ్యక్తి బిల్లులు నిలిపివేయడంతో మానసికంగా కృంగిపోయి అప్పుల పాలై మరణించడం జరిగింది అన్న. రానున్నది జనసేన టిడిపి సంయుక్త ప్రభుత్వం అని, బీసీలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకోవడం జరుగుతుంది అన్నారు. బీసీలను కాపాడుకునేందుకు టిడిపి ప్రభుత్వంలో బీసీ రక్షణ చట్టం ఇసుకరాబోతుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో బీసీ లంతా ఐక్యంగా టిడిపి వైపే రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పొట్లూరి సైదారావు, రాష్ట్ర రజక సాధికార కన్వీనర్ గుర్రం రామకృష్ణ, రాష్ట్ర బటరాజు సాధికార కన్వీనర్ హనుమంతు రాజు, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బిసి భీమవరపు సుబ్బారావు, నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ కొణిజేటి నాగ శ్రీను రాయల్,రాష్ట్ర టిడిపి సాధికార కన్వీనర్ బట్టరాజ్ సంఘం పి ప్రసన్న ఆంజనేయులు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు,బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాష్ట్రానికి దమ్మాలపాటి మల్లికార్జున, నియోజకవర్గ బీసీ కమిటీ అధ్యక్షులు లాయర్ సిద్దయ్య, రాష్ట్ర బీసీ నాయకులు నల్లమేకల వెంకటేశ్వర్లు,వినుకొండ పట్టణ బీసీ కమిటీ అధ్యక్షులు దూళ్ల నాగార్జున,వినుకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడిపాటి కృష్ణా యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ టీడీపీ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు, జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, వినుకొండ మండల టిడిపి అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, పట్టం టిడిపి అధ్యక్షులు పఠాన్ అయుబ్ ఖాన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్ల మేకల వెంకటేశ్వర్లు ,టిడిపి శాలివాహన రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్, బీసీ నాయకులు గుంజి కాలింగ్ రాజు, సీనియర్ నాయకులు మక్కిన ఏడుకొండలు మద్దుకూరి రాంబ్రహ్మ ముతినేని ఏడుకొండలు, సౌదాగర్ జానీ, భాష ,పత్తి పూర్ణచంద్రరావు, పివి సురేష్ బాబు, కర్నాటి వెంకటరెడ్డి, బోర్ ఎప్పుడు గోవిందరాజులు, నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది లాయర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ చలపతిరావు, జరిగే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీరాముని ఆలయంలో యరపతినేని నిఖిల్



పిడుగురాళ్లరూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని 1వ వార్డ్ ( చంద్రపాలెం ) లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించిన యువనాయకులు యరపతినేని నిఖిల్ అనంతరం దేవస్థాన కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సత్తెనపల్లి డిఎస్పీ గా గురునాధ్ బాబు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పోలీస్ సబ్- డివిజన్ నూతన డిఎస్పీ గా జి.సి.గురునాథ్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గురునాథ్ బాబు కి సబ్ డివిజన్ పరిధిలోని సీఐ లు, ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. గోపినాథ్ బాబు ఇప్పటి వరకు తూర్పు గోదావరి జిల్లా క్రైమ్ బ్రాంచిలో పనిచేశారు. ఇప్పటి వరకు సత్తెనపల్లి డిఎస్పీ గా పనిచేసిన బి.ఆదినారాయణ ఏలూరు జిల్లా దిశ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ గురునాథ్ బాబు మాట్లా డుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల్లో విధి నిర్వహణ బాధ్యతాయుతంగా పని చేస్తానని, సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టిని సారిస్తానని తెలిపారు.

## 4వ విడత ఆసరా పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పిన్నెల్లి



దుర్గి,మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా దుర్గి మండలం లోని డ్వాక్రా మహి ళలకు 4వవిడత ఆసరా పథకం కింద.672కోట్ల రూపాయల చెక్ ను మాచర్ల శాసన సభ్యులు ప్రభు త్వ విఫ్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా విఓఎ లకు అందజేశారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆసరా కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడా రు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసిన ప్రకారం మాట తప్పకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్ కే దక్కింద న్నారు.మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు 14 సం.లు సియం గా పని చేసినా జగన్ కు చాటి రారని పిఆర్కె విమర్శిం చారు. కులాలకు అతీ తంగా సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడ్డార న్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు నాయకత్వం వహించాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలుపించుకోవాలని సూచించారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ని ఆశ్శీర్యోదించాలని కోరారు.ఈకార్యక్రమంలో డిఆర్డిఎ పిడి బాలు నాయక్ ,యంపిపి ఏచూరి సునీత సాయి శంకర్, జడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద దుర్గి మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్,యంపిటిసిలు మండల స్థాయి ఉన్న తాధికారులు,పార్టీ నాయకులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల తహాశీల్దారుగా ఎం.డి అశ్రపున్నిస బేగం బాధ్యతలు స్వీకరణ



యడ్లపాడు, మేజర్‌న్యూస్

మండల తహసిల్దారుగా ఎం.డి అశ్రపున్నిస బేగం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో రాజుపాలెం మండల తహ సిల్దారుగా పనిచేస్తూ ఎన్నికల బదిలీలలో భాగంగా యడ్లపాడు మండలానికి విచ్చేశారు. ఈ సందర్భంగా యడ్లపాడు మండలంనకు బదిలీపై నూతనముగా వచ్చిన తహసీల్దార్ కి ఉప- తహసీల్దార్ ఎస్.శ్యామలత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.చక్రవర్తి, కార్యాలయ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు యడ్లపాడు మండలం వీఆర్వో ల సంఘ అధ్యక్ష కార్యదర్శులు కే చారి,ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బసవరాజుని పరామర్శించిన యరపతినేని నిఖిల్

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని 1వ వార్డు (చంద్రపాలెం) నందు పక్షవాతంతో బాధపడుతున్న వేముల చిన్నబ్బాయి కుమారుడు వేముల బసవరాజును పరామర్శించిన యరపతినేని నిఖిల్



# GENERAL ENGLISH for All Competitive Exams

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

I. The COVID-19______ (1) is ______ (2) worst so far that the country and the world ______ (3) seen in the 21st century and it is likely to persist till the entire world's population is ______ (4) of naturally infected. All India Institute of Medical Sciences (AIIMS) Director Prof. Randeep Guleria has ______ (5) .

1. (1) pandemic (2) specific
(3) endemic (4) partial

**2.** (1) a (2) an
(3) the (4) no article

**3.** (1) hare (2) has
(3) were (4) is

**4.** (1) vaccine (2) vaccination
(3) vaccinated (4) vaccinating

5. (1) say (2) says
(3) said (4) saying

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given.**

II.Vice President M.Vekaiah Naidu, on Monday __________(1) the scientific community to strive to excel and innovate for ________(2) the lives of the people, by coming up with out-of- the-box solutions to address various challenges faced by mankind. Advocating for the greater enrolment of women in the higher educational and research institutions, he also said that ___(3) research conducted by any institution __________(4) relevant __________(5) society. 'Every scientist should strive to excel and innovate for improving the lives of the people. In other words, scientists should come up with out-of-the-box solutions to address various challenges faced by mankind from climate change to agriculture to health and medicine, among others,' he said.

1. (1) called upon (2) called on
(3) called off (4) called up

2. (1) Improve (2) improves
(3) improving (4) improved

3. (1) A (2) An
(3) the 4) no article

4. (1) should be (2) may be
(3) might be (4) would be

5. (1) For (2) to
(3) with (4) by

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given.**


III.Gulshan Nazir, mother _________(1) former Chief Minister of Jammu and Kashmir, was___________(2) by the Enforcement Directorate in Srinagar___________(3) Wednesday in a money laundering case. Ms. Nazir appeared __________(4) the ED around 11.30 am and was accompanied by Ms. Mufti. She _______(5) for about three hours,officials said. After the questioning ended, Ms. Mufti said, 'The agencies, which were meant to do serious work, have been used against politicians.

1. (1) Off (2) of
(3) from (4) for

2. (1) Requested (2) greeted
(3) welcomed (4) questioned

3. (1) On (2) upon
(3) to (4) from

4. (1) infront of (2) before
(3) on (4) behind




5. (1) is questioned
(2) was questioned
(3) questions
(4) questioned

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

**1V.** A total of 103 corona warriors – health and sanitation workers ______ (1) COVID-19 in Uttar Pradesh and so far the families of 41 of ______ (2) had received the Rs. 50 lakh ex-gratia compensation promised to them, according ______ (3) the State government. Chief Minister Yogi Adityanath provided the details in a written reply in the Assembly ___ (4) Thursday to a direct question ______ (5) Sanjay Garg, Samajwadi Party MLA from Saharanpur.

1. (1) died of (2) died with
(3) died on (4) died off

2. (1) her (2) him
(3) them (4) they

3. (1) to (2) with
(3) for (4) too

4. (1) on (2) from
(3) since (4) till

5. (1) with (2) for
(3) with (4) by

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

V. President Ramnath Kovind underwent a cataract surgery at the _____(1) Referral and Research Hospital on Wednesday. A Rashtrapati Bhavan statement said the President was _____(2) from hospital _____(3) the surgery. Earlier in March, _____(4) 75 year-old President had _____(5) a bypass surgery. Mr. Kovind has been active post his heart surgery and recently undertook a four-day trip to Jammu and Kashmir and Ladakh.

1. (1) Army (2) Army's
(3) Arms (4) Armies

2. (1) discharged (2) admitted
(3) visited (4) come

3. (1) before (2) in
(3) during (4) after

4. (1) a (2) an
(3) the (4) no article

5. (1) under go (2) underwent
(3) undergone (4) under

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

VI.Arunachal Pradesh Chief Minister Pema Khandhu has ______ (1) a social awakening ______ (2) polygamy and a proper debate on property rights for the ______ (3) child. Polygamy is prevalent in several of the 26 tribes ______ (4) more than 100 sub-tribes in the frontier State. Mr. Khandu said polygamy needed to become obsolete in the ______ (5) world.

1. (1) seek (2) seeks
(3) sought (4) seeking

2. (1) on (2) over
(3) upon (4) against

3. (1) girl (2) girls
(3) woman (4) women

4. (1) or (2) but
(3) and (4) unless

5. (1) modern (2) old
(3) ancient (4) previous

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

VII.Remembering Mahatma Gandhi, the Prime Minister _____ (1) the nation that on 2nd October, 2014, the countrymen _____ (2) to fulfill the dream of the Father of the Nation of a 'Clean India' by his 150th birth _____ (3) (in 2019). Pitching on 'Swachh Bharat', the Prime Minister _____(4) the youth of the nation to come forward and _____(5) to the scheduled survey so that their cities do not lack behind in survey rankings..

1. (1) addressed (2) mentioned
(3) reminded (4) remembered

2. (1) gifted (2) pledged
(3) promised (4) ordered

3. (1) year (2) anniversary
(3) anniversary (4) party

4. (1) urged (2) requested
(3) requested (4) ordered

5. (1) complete (2) make
(3) make (4) contributed

In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given

VIII. There _____(1) in the city of Ujjain a poor tailor _____(2) Ramphal. As he was very poor, he _____(3) to live and work in one little room with his wife and _____(4) three small children. The children fought _____(5) each other and made somuch noise.

1. (1) lived (2) stayed
(3) inhabited (4) existed

2. (1) famous (2) named
(3) known (4) titled

3. (1) wished (2) liked
(3) had (4) wanted

4. (1) few (2) a few
(3) their (4) some

5. (1) to (2) upon
(3) for (4) with

**Answers**

| | | | | | |
|---|---|---|---|---|---|
| I. | 1) 1 | 2)1 | 3)3 | 4)3 | 5)3 |
| II. | 1) 1 | 2)4 | 3)4 | 4)4 | 5)2 |
| III. | 1) 2 | 2)4 | 3)1 | 4)2 | 5)2 |
| IV. | 1) 1 | 2)3 | 3)1 | 4)1 | 5)4 |
| V. | 1) 2 | 2)1 | 3)4 | 4)3 | 5)3 |
| VI. | 1) 3 | 2)4 | 3)1 | 4)3 | 5)1 |
| VII. | 1) 3 | 2)2 | 3)3 | 4)1 | 5)4 |
| VIII. | 1) 1 | 2)2 | 3)3 | 4)3 | 5)4 |

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# నాగర నిర్మాణశైలి



**అయోధ్యలోని రామాలయాన్ని నాగరశైలిలో ఇనుము, సిమెంటు వాడకుండా పూర్తిగా శిలలతో నిర్మించారు. అద్భుతంగా నిర్మితమైన ఈ ఆలయాన్ని చూశాక చాలా మంది దేవాలయ నిర్మాణ శైలుల గురించి తెలుసుకోవాలనే ఉత్సుకతను కనపరిచారు. పోటీ పరీక్షల కోణంలో కూడా దేవాలయ నిర్మాణ శైలుల గురించి అవగాహన అవసరం.**

సాధారణంగా శిల్పశాస్త్రంలో ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు పద్ధతులు ఉంటాయి. అవి నాగర, ద్రవిడ, వేసర. ఇందులో నాగరశైలి ఎక్కువగా ఉత్తర భారతదేశంలో కనిపిస్తుంది. ద్రవిడ శైలిలో దక్షిణాది ఆలయాలను నిర్మిస్తుంటారు. నాగరశైలిలో భారతీయ సంస్కృతి ఉట్టిపడటమే కాకుండా హిందూ ధర్మానికి దర్పణం పడుతుంది. అందులో అటు కళాత్మకత, ఇటు ఆధ్యాత్మికత ప్రతిబింబిస్తుంది. 5వ శతాబ్దం నుండి ఈ శైలిలో ఆలయ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉత్తర భారతదేశంతో పాటు కర్ణాటకలోనూ ఈ తరహా కట్టడాలు కనిపిస్తాయి. ఏళ్ళు గడిచేకొద్దీ నాగరశైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి. గుప్తుల హయాంలో దీనికి మంచి ఆదరణ లభించింది.

- నాగరశైలి ఆలయాల్లో గర్భగుడి, మండపం, ప్రదక్షిణ పాద, శిఖర, అమలక, కలశ, అంతరాల, జగతి అనే భాగాలు ఉంటాయి.
- గర్భగుడిని జన్మస్థానంగా పరిగణిస్తారు. అందుకే అక్కడ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు.
- నాగరశైలిలో జగతిపైన ఆలయ నిర్మాణాన్ని చేపడతారు. గర్భగుడికి ఎదురుగా మండపాన్ని నిర్మిస్తారు. గర్భగుడికిపైన ఉండే గోపురాన్ని శిఖరంగా వ్యవహరిస్తారు. మేరుపర్వత ఆకృతిలో దీన్ని నిర్మిస్తారు.
- నాగరశైలి ఆలయాలకు భారీ ప్రహరీగోడలు, పుష్కరణి ఉండదు. దానికి బదులుగా ప్రదక్షిణ పదం ఉంటుంది.
- శిఖరానికి పైన ఉండే నిర్మాణాన్ని అమలక అంటారు. ఆ శిఖరం పైన కలశాన్ని ఏర్పాటు చేస్తారు.
- నాగరశైలిలో నిర్మించే ఆలయాల్లో ఇనుము వాడరు. ఇనుముతో కడితే తుప్పు పట్టి, ఆకృతి త్వరగా దెబ్బ తింటుంది. దీర్ఘకాలం మన్నేలా పూర్తిగా శిలలతో నిర్మిస్తారు.

**ఆలయ నిర్మాణాల శైలులు :**

ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు విభిన్న నిర్మాణ శైలులున్నాయి. అవి నగారా (ఉత్తరం), ద్రవిడ (దక్షిణం), మరియు వేసర (నాగారా మరియు ద్రవిడ మిశ్రమం)

**నాగర లేదా ఉత్తర భారత శైలి**

ప్రధానాంశాలు : రాతి వేదికపై నిర్మించబడింది. బహుళ టవర్లు (శిఖరాలు), లాటినా, ఫంసనా, వలభి ఉప రకాలు.

ప్రధానంగా ఉత్తర భారతదేశంలో కనిపిస్తుంది. ఉదా.- ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్.

**మధ్యభారత దేవాలయాలు.**

ప్రధానాంశాలు : ఇసుకరాతి నిర్మాణం, గుప్తుల కాలం నాటి దేవాలయాలు, పంచాయతన శైలి (ఉదా.- దేవమర్ ఆలయం)

**పశ్చిమ భారతీయ దేవాలయాలు.**

ప్రధానాంశాలు : గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్. వైవిధ్యమైన రాతి రకాలు, విపరీతమైన శిల్పాలు.

**తూర్పు భారత దేవాలయాలు.**

ప్రధానాంశాలు : బెంగాల్‌లో టెర్రకోట నిర్మాణం, పాల శైలి శిల్పాలు, విశిష్టమైన వంగ శైలి.

**ఒడిశా దేవాలయాలు.**

ప్రధానాంశాలు : రేఖాపిడ, పిధాదేయుల్, ఖాక్రా నిర్మాణ ఆదేశాలు. స్క్వేర్ గ్రౌండ్ ప్లాన్, విలాసవంతముగా చెక్కబడిన బాహ్య భాగాలు.

**కొండ దేవాలయాలు.**

ప్రధానాంశాలు : కాశ్మీర్, కుమాన్, గర్వాల్, చెక్క నిర్మాణం. పగోడా ఆకారాలు, కర్కోట కాలం ప్రాముఖ్యత.

**ద్రవిడ లేదా దక్షిణ భారత శైలి.**

ప్రధానాంశాలు : కాంపౌండ్ వాల్, గోపురం ప్రవేశ ద్వారం, మెట్ల పిరమిడ్, విమానం లోపల పరివేష్టితమైన ఉంది.

ప్రధాన ఆలయ పట్టణాలు కాంచీపురం, తంజావూరు, మధురై, కుంభకోణం.

**ద్రావిడ మరియు నాగర శైలుల విశిష్ట లక్షణాలు**

| లక్షణాలు | ద్రావిడ శైలి | నాగర శైలి |
|---|---|---|
| సరిహద్దు గోడలు మరియు గేట్‌వేలు | ఆలయాల చుట్టూ ఎత్తైన సరిహద్దు గోడలున్నాయి. ముందు గోడకు గోపురం అని పిలువబడే ఎత్తైన ప్రవేశ ద్వారం ఉంది. | దీనికి విస్తృతమైన సరిహద్దు గోడలు లేదా గేట్‌వేలు లేవు. |
| కిరీటం, మూలకం | అష్టభుజి ఆకారంలో ఉండి శిఖరం అని అంటారు. | గోళాకార ఆకారంలో కలశాన్ని అంటారు. |
| స్పైర్ / విమానాలు | సరళంగా పైకి లేచే స్టెప్డ్ పిరమిడ్ రూపంలో ప్రదర్శించబడింది. | విమానం వంపు తిరిగింది. |
| విమానాల సంఖ్య | ఒక విమానం మాత్రమే ఉంటుంది. అది ప్రధాన ఆలయం పై ఉంటుంది. అనుబంధ పుణ్యక్షేత్ర ఆలయాలకు విమానాలు లేవు | ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ పుణ్యక్షేత్ర ఆలయాలకు విమానాలకు కూడా విమానాలన్నాయి. |
| నీటి లక్షణాలు | ఆలయ ప్రాంగణం లోపల వాటర్ ట్యాంక్ ఉండడం ఇక్కడి ప్రత్యేకత. | సాధారణంగా ఆలయ ప్రాంగణంలో నీటి ట్యాంకులు లేదా రిజర్వాయర్లు లేవు. |

# ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి.... )

26. ఈ క్రింది వానిలో బౌద్ధ ఆరామం ఉన్న ప్రదేశం?
ఎ) బొజ్జనకొండ బి) ఘంటసాల
సి) శంకరం డి) దూపాడు

27. జైనమత తాత్విక చింతన అయిన 'శాద్వాదం'ను చెప్పినది?
ఎ) నాగార్జునుడు బి) సోమదేవయసూరి
సి) కాలకసూరి డి) కొండకుండా చార్య

28. ఈ క్రింది వానిలో బౌద్ధ మహాస్థూపం కల ప్రదేశం?
ఎ) నేలకొండపల్లి బి) చందవరం
సి) దూపాడు డి) గాజులబండ

29. శాతవాహనుల కాలంనాటి సప్తాంగాలలో ఇది లేదు?
ఎ) రాజు బి) మంత్రి సి) మిత్రులు డి) గూఢచారి

30. ఎక్కువ కాలం అంటే సుమారు 56 సంవత్సరాలు శాతవాహన రాజ్యాన్ని పాలించినది?
ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞ శ్రీ శాతకర్ణి
సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

31. దేశీభాషను ప్రస్థావించిన శాతవాహనుల గ్రంథం?
ఎ) లీలావతి పరిణయం బి) బృహత్కథ
సి) గాథాసప్తశతి డి)వాత్సాయనకామసూత్రాలు

32. శాతవాహన వర్తక వాణిజ్యాలలో అత్యున్నత వడ్డీ రేటు ఎంతశాతం ఉండేది?
ఎ) పది శాతం బి) రెండు శాతం
సి) పన్నెండు శాతం డి) ఆరుశాతం

33. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
ఎ) మొదటి కృష్ణుడు బి) శ్రీముఖుడు
సి) రెండో శాతకర్ణి డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

34. బౌద్ధ స్థూప నిర్మాణంలో ఈ పదాన్ని ఉపయోగించరు?
ఎ) వేదిక బి) అండం
సి) ఛత్రావళి డి) అంతరాళం

35. బౌద్ధమతంలోని పంచకల్యాణాలు చెక్కబడి ఉన్న ఏకైక బౌద్ధ స్థూపం?
ఎ) భట్టిప్రోలు బి) అమరావతి
సి) నాగార్జున కొండ డి) సాంచి

36. వాశిష్ఠీపుత్ర శాతకర్ణి అనే సోదరుడితో వారసత్వ యుద్ధంలో గెలిచి రాజ్య అధిష్ఠన చేసినది?
ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీశాతకర్ణి
సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

37. ఈ క్రింది వారిలో ఎవరు శాతవాహన వంశానికి చెందనివారు?
ఎ) మొదటి కృష్ణుడు బి) మొదటి పులోమావి
సి) నాల్గవ పులోమావి డి) రెండో పులోమావి

38. శాతవాహన రాజ్యపతనంతో వీరికి సంబంధం లేదు?
ఎ) చుటులు బి) అభీరులు
సి) ఆంధ్రులు డి) పల్లవులు

39. శాతవాహన రాజు తప్పనిసరిగా ఏ రెండు శాస్త్రాలలో ప్రవీణుడై ఉండాలి?
ఎ) చరిత్ర-తత్వం బి) తర్కం-వేదం
సి) గణిత-న్యాయశాస్త్రం డి) వ్యాపార శాస్త్రం

40. శాతవాహనసులలో ఏ చక్రవర్తి శక, యవన, పహ్లవ, క్షహరాటుల వంశాన్ని అంతం చేశాడు?
ఎ) యజ్ఞ శ్రీశాతకర్ణి బి) గౌతమిపుత్రశాతకర్ణి
సి) మొదటి కృష్ణుడు డి) కుంతల శాతకర్ణి

41. ఈ క్రింది శాతవాహనుల కాలంలో ఒక ఆహారం (పాలనా విభాగం) కాదు?
ఎ) మా మల్లహార బి) కోడూర హార
సి) కార్లేహార డి) సోపారహార

42. శాతవాహనుల కాలంనాటి గహపతులు అనగా?
ఎ) కుటుంబ పెద్దలు బి) గ్రామపెద్దలు
సి) నిగమ సభాసభ్యులు
డి) పంచాయతీ తీర్పులు చెప్పేవారు

43. శాతవాహనుల కాలంలో పండిన పంటలో రాజుకిచ్చే భాగాన్ని ఏమని పిలిచారు?
ఎ) బలి బి) భాగ సి) భోగ డి) శుల్క

44. క్రింది వానిలో సరికాని జతను గుర్తించుము?
ఎ) బదయంత్రికులు-నీటి యంత్ర కార్మికులు
బి) శేలవధకులు - శిల్పాలు చెక్కేవారు
సి) కులారికులు - కుమ్మరి పని చేసేవారు
డి) కమరలు - వస్తువులకు మెరుగులు పెట్టేవారు

45. శాతవాహన చక్రవర్తులలో మగధను ఏలడం ప్రారంభించినది?
ఎ) కుంతల శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
సి) రెండో శాతకర్ణి డి) మొదటి కృష్ణుడు

46. పటిష్ఠమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసిన శాతవాహన రాజు?
ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
సి) మూడోపులోమావి డి) మొదటి శాతకర్ణి

47. శాతవాహన రాజు స్వభావం ఇది కాదు?
ఎ) దైవాంశ సంభూతుడు బి) రాచరికం వారసత్వం
సి) మంత్రి మండలి సలహాలను పాటించాడు
డి) రాజు నిరంకుశుడు

48. జైనమతంలోని శ్వేతాంబరులు - దిగంబరులు ఇద్దరూ ఇష్టపడే గ్రంథం ఏది?
ఎ) చేదీసూత్రం బి) మూలసూత్రం
సి) సమయసారం డి) సమయధర్మం

49. అత్యంత జనాదరణ పొందిన నాగార్జునా చార్యుడి రచన?
ఎ) ప్రజ్ఞా పారమిత బి) సుహృల్లేఖ
సి) మాధ్యమికవాద డి) శూన్యవాద

50. శాతవాహనుల కాలంలో ఇది సరైన వ్యాఖ్యానం కాదు?
ఎ) వీరు వైదికులు కానీ బౌద్ధంను పోషించారు
బి) వీరు తొలుత బౌద్ధం ఆనక వైదికం
సి) వీరు తొలుత జైనం ఆనక వైదికం
డి) వీరు కేవలం వైదికులే-రాణులు మాత్రం బౌద్ధం

**జవాబులు :**

26) సి 27) డి 28) డి 29) డి 30) డి 31) సి 32) సి 33) ఎ 34) డి 35) బి 36) బి 37) సి 38) సి 39) సి 40) బి 41) సి 42) సి 43) సి 44) డి 45) ఎ 46) బి 47) డి 48) సి 49) బి 50) బి

KGH ACADEMY HYDERABAD

# బటన్ నొక్కుడు సరే లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బులేవి: ప్రత్తిపాటి

## చింతలపూడి రాకదలిరా బహిరంగ సభలో పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

రాష్ట్రంలో ప్రజల కోసం 122 సార్లు బటన్ నొక్కానని గొప్పలు చెప్పు కుంటున్న సీఎం జగన్ తర్వాత ఎంతమంది లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమవుతున్నాయో కూడా నిజం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. జనవరి 23వ తేదీన ఆసరా 4వ విడత నిధులు విడుద ల అంటూ బటన్ నొక్కినా ఇప్పటి వరకు ఎందుకు లబ్దిదారుల్లో డబ్బులు పడలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ బటన్ నొక్కుడు సంక్షేమం ఎంతో అబద్ధమో చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. చింతల పూడి ఆంథోనినగర్ లో సోమ వారం నిర్వహించిన రా. కదరిరా బహిరంగ సభలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. జోన్-2 ఇన్‌ఛార్జిగా ఉన్న ఆయన ముందుగానే చేరుకొని బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సిద్ధమంటున్న జగన్ ఊరూరా తిరుగుతూ చేయబోయేది అబద్ధాల యుద్ధమే అని ఇప్పటికే తెలుగుదేశంపార్టీ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. బటన్ నొక్కా అని చెబుతూ డ్వాక్రా మహిళల ఖాతాల్లో నిధులు జమ చేయకుండా జగన్ తనంతటతనే అందుకు ఆధారాలు అందించాడని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు కంటే ఎక్కువ సంక్షేమం చేశా అని చెప్పు కోవ డానికే జగన్ ఇలాంటి మోస పూరిత చర్యలకు పాల్ప డుతున్నారని, కానీ దానివల్ల పేద, సామాన్య వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## కలెక్టర్ స్పందనకు 120 ఫిర్యాదులు



నరసరావుపేట మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో సోమవారం ట్రైనీ కలెక్టర్ కల్ప శ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వినాయకం ,పలనాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, ఐసిడిఎస్ పిడి ఉమారాణి, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఏ ముని తదితరులు ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సుమారు 120 మంది అజర్జీలను అధికారులకు అందజేశారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సుధూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసింది.

## జూనియర్ సివిల్ కోర్టులో మార్చి 9న లోక్ అదాలత్

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారీ ఆదేశాల మేరకు మార్చి 9 న రెండవ శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి యం.మురళి గంగాధరరావు నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు,ప్రే లిటిగేషన్ కేసులు (ముందస్తు వాజ్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మార్చి 9న ఉదయం నుండి సాయంత్రం వరకు జాతీయలోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగపరచు కోవాల్సినదిగా కోరారు.

## నగరవనం పార్క్ పరిశీలన



వినుకొండ మేజర్‌న్యూస్: స్థానిక వెల్లటూరు రోడ్డులోని వెంకుపాలెం గ్రామ సమీపాన నూతనంగా అటవీ శాఖ వారు 50 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నటువంటి నగరవనం పార్క్ ప్రదేశాన్ని సోమవారం పరిశీలించిన మాచర్ల సబ్ డిఎఫ్ఓ విజయ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ టి సురేంద్రబాబుకు పలు సూచనలు, సలహాలు చేశారు. పనులను వేగంగా చేస్తూ ఏప్రిల్‌లో సందర్శకులకు అందుబాటులోకి వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి సయ్యద్ హుస్సేన్, ఫారెస్ట్‌బీట్ అధికారి నాగార్జున, వినుకొండ రేంజ్ అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వినుకొండలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

### పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించిన జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణంలోని 15,16,19, 20 వార్డుల నుండి అధికార వైసిపిని వీడి 100 కుటుంబాలకు పైగా యూనిటీ ఇన్చార్జ్ రియల్ ఎస్టేట్ జానీ, అరే శ్రీరాములు మరియు వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు అధ్వర్యంలో సోమవారం రాత్రి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణవంశీ, ఫేక్ నాజర్, షేక్ ఫరీద్, ఎస్.కె సత్తార్, కాసుల రూపేష్,షేక్ కరి ముల్లా, షేక్ బాషా, షాజహాన్ ,తుమ్మ వెంకటేశ్వర్లు, కొడగంటి అజయ్, వెంకట్ ఇంకొల్లు బషీర,పూరిమెట్ల శైదా,దరియా,దొడ్డి జగన్నాథం, చిన్న లక్ష్మయ్య, వెంకట కృష్ణ, రామారావు, సిహెచ్ సుబ్బారావు, వెంకటేశ్వరరావు, పఠాన్ ఖాన్, బెతంచర్ల కృష్ణారావు, నక్క చలం, సాంబశివరావు, పసుమర్తి చిరంజీవి, రవి కుమారు, గోరంట్ల రామారావు, కత్తి బ్రహ్మయ్య, జై బాలయ్య, రమేషు, షేక్ ఇబ్రహీం, పూజారి అంజి, పి రామారావు పూజారి జయంతు జీ.వి ఆంజనేయులు పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఆంజనేయులు మాట్లాడుతూ రోజు రోజుకి టీడీపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో చాలా గ్రామాల్లో ప్రజలు టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. కొత్తగా వచ్చే వారిని గౌరవిస్తూ అందరూ కలిసి మెలిసి పార్టీ కోసం పని చేయాలన్నారు. వైసిపి పార్టీ వచ్చాక ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అన్నారు. రానున్న రోజుల్లో టిడిపి పార్టీ బీసీ ప్రత్యేక చట్టాలు తయారు చేస్తున్నారన్నారు. అదేవిధంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ అక్కర్లేదు అనుకుంటే మరోసారి ప్రజలు తప్పు చేయకూడదు అన్నారు. వెన్నుముక లేని నాయకులను ఎన్నుకుంటే రాష్ట్ర భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. బాధ్యత గల ప్రజాప్రతినిధులు ఎన్నుకోవడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పాత కొత్త అనే తేడా లేకుండా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.పార్టీలో చేరడం అత్యంత సంతోషమని వారందరికీ హృదయపూర్వకంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అయ్యూబ్ ఖాన్,క్లస్టర్ ఇంచార్జ్ పత్తి పూర్ణచంద్రరావు,సౌదాగర్ జానీ భాష , పివి.సురేష్ బాబు, బొంకూరి రోశయ్య,కళింగ శ్రీనివాస రావు, అజీజ్,బత్తుల వెంకటరావు,గోల్డ్ కరిముల్ల, కొంద్రముట్ల సుభాని, సీనియర్ న్యాయవాదులు నలబోలు రాంకోటేశ్వరరావు, పొట్లూరి సైదారావు, లాయర్ సిద్దయ్య, ముప్పుడి చౌడమ్మ, ఫతేపురం గాలయ్య, పారెళ్ళ సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, పువ్వాడ వెంకటకృష్ణ, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, నరసరావుపేట రూరల్, నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624